ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 13.10.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోనే అతిపెద్ద పాఠశాల హ్యాకథాన్ - 'వికసిత్ భారత్ బిల్డథాన్ 2025 ' ఈరోజు ప్రారంభమవుతుంది.

2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు రాజస్థాన్ జైపూర్ లో పర్యటిస్తారు. 9 వేల 3 వందల కోట్ల రూపాయలకు పైగా విలువైన ప్రాజెక్టులకు , అభివృద్ధి కార్యక్రమాలకూ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

3. గాజాలో యుద్ధాన్ని ముగించే ఉద్దేశ్యంతో ఈజిప్టులోని షామ్ ఎల్ షేక్‌లో అంతర్జాతీయ శాంతి శిఖరాగ్ర సమావేశం ఈరోజు జరుగుతుంది.

4. ఐసిసి మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా , నిన్న రాత్రి విశాఖపట్నంలో జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియా, భారత జట్టుపై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**VIKSIT BHARAT BUILDATHON**

దేశంలోనే అతిపెద్ద పాఠశాల హ్యాకథాన్ 'వికసిత్ భారత్ బిల్డథాన్ 2025' ఈ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం , 6 నుంచి 12 తరగతుల విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను , సృజనాత్మకత, నైపుణ్యాలను ప్రదర్శించేందుకు పాఠశాలల్ని , ఉపాధ్యాయుల్ని ఆహ్వానిస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ , స్వదేశీ, వోకల్ ఫర్ లోకల్ , సమృద్ధి భారత్ అనే నాలుగు ఇతివృత్తాలపై విద్యార్థుల ఆలోచనలను , నమూనాలను ప్రోత్సహించడం ద్వారా పాఠశాల స్థాయిలో ఆవిష్కరణను పటిష్టం చేయడం ఈ

కార్యక్రమం లక్ష్యమని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమాన్ని విద్యా మంత్రిత్వ శాఖ , అటల్ ఇన్నోవేషన్ మిషన్ , NITI ఆయోగ్ సహకారంతో నిర్వహిస్తోంది. కాగా , ఈ హ్యాకథాన్ ఈరోజు రాత్రి 11 గంటల వరకు కొనసాగుతుంది.

NSD

**AMIT SHAH - JAIPUR**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు రాజస్థాన్ జైపూర్ లో పర్యటిస్తారు. తన పర్యటనలో భాగంగా, కొత్త క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం చట్టాల అమలుకు యేడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్రదర్శనను ప్రారంభిస్తారు. ఈరోజు నుంచి ఈ నెల 18 వరకు జరిగే ఈ ప్రదర్శనలో కొత్త చట్టాల నిబంధనలు , వాటి అమలులో రాజస్థాన్లో సాధించిన పురోగతిని ప్రదర్శిస్తారు. అనంతరం అమిత్ షా ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా , రైజింగ్ రాజస్థాన్ ప్రపంచ పెట్టుబడి సదస్సు 2024 కింద అందుకున్న 4 లక్షల కోట్ల రూపాయల విలువైన అవగాహన ఒప్పందాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం, 9 వేల 3 వందల కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు అమిత్ షా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

NSD

**PM - BIHAR**

ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ ఎల్లుండి బీహార్‌లోని తమ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలతో సంభాషిస్తారు. ఈ సందర్భంగా , మేరా బూత్ సబ్సే మజ్ బూత్ ప్రచారంలో చేరాలని , వారి సూచనలను పంచుకోవాలని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ వేదికగా పార్టీ కార్యకర్తలను కోరారు. ఎంపిక చేసిన కొంత మంది కార్యకర్తల సూచనలపై తాను నేరుగా సంభాషిస్తానని నరేంద్ర మోదీ తెలిపారు.

NSD

**REV. ARMY-UNTCC CONCLAVE**

రేపటి నుంచి న్యూఢిల్లీలో జరిగే ఐక్యరాజ్యసమితి UNTCC సదస్సుకు భారత సైన్యం ఆతిథ్యం ఇవ్వనుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో మొత్తం 32 దేశాల నుంచి సైనికాధికారులు హాజరవుతారు. వీటిలో ఏడు దేశాల నుంచి 15 మంది సైన్యాధిపతులు, 17 మంది వైస్ చీఫ్ లు , ఉన్నత స్థాయి సైనికాధికారులు పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యకలాపాలకు దళాలను అందించే దేశాల ప్రతినిధులు ఈరోజు న్యూఢిల్లీకి చేరుకుంటారు. ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలకు సహకారాన్ని అందించే దేశాలలో ఒకటిగా , కార్యాచరణ సవాళ్లను అధిగమించి , ఉత్తమ పద్ధతులను అవలంబించి , భవిష్యత్ శాంతి పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు మన దేశం ఈ ఉన్నత స్థాయి వేదికను ఏర్పాటు చేస్తోందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

NSD

**IMD REVIEW-JITENDRA SINGH**

భారత వాతావరణ శాఖ అభివృద్ధి చేసిన వెబ్- GIS ఆధారిత బహుళ ప్రమాదాల ముందస్తు హెచ్చరిక వ్యవస్థ దాదాపు 2 వందల 50 కోట్ల రూపాయలు ఆదా చేసి , విదేశీ విక్రేతలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా చేసిందని కేంద్ర శాస్త్ర , సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసించారు. నిన్న న్యూఢిల్లీలోని IMD ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి, అంతర్గత సాంకేతికత ఆధారిత అంచనా వ్యవస్థను సమీక్షించారు. ఇది స్వయం సమృద్ధి దిశగా దేశాన్ని పటిష్టం చేస్తూ , సుమారు 5 కోట్ల 50 లక్షల రూపాయల వార్షిక నిర్వహణ వ్యయాన్ని తగ్గించిందని జితేంద్ర సింగ్ తెలిపారు.

NSD

**GAZA PEACE SUMMIT**

గాజాలో యుద్ధాన్ని ముగించే ఉద్దేశ్యంతో ఈరోజు ఈజిప్టులోని షామ్ ఎల్ షేక్‌లో అంతర్జాతీయ శాంతి శిఖరాగ్ర సమావేశం ఈరోజు జరుగుతుంది. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు

డొనాల్డ్ ట్రంప్ , ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫతా ఎల్-సిసి లు సంయుక్తంగా అధ్యక్షత వహిస్తారు. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ , ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తో సహా 20 కి పైగా దేశాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. గాజాలో యుద్ధం ముగింపు, పశ్చిమాసియాలో శాంతి, ప్రాంతీయ భద్రత, స్థిరత్వాల కొత్త శకానికి నాంది పలకడం ఈ శిఖరాగ్ర సమావేశ లక్ష్యమని ఈజిప్టు అధ్యక్ష కార్యాలయం తెలిపింది.

NSD

**INDIA GAZA PEACE SUMMIT**

కేంద్ర పర్యావరణ , అటవీ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ నిన్న కైరో చేరుకున్నారు. ఈజిప్టు రాజధాని కైరోలోని షామ్ ఎల్-షేక్‌లో జరుగుతున్న గాజా శాంతి సదస్సులో ఆయన మన దేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతినిధిగా ఈ సదస్సులో పాల్గొనేందుకు కైరో చేసుకున్నానని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ప్రణాళిక మొదటి దశ ఒప్పందాన్ని తాను స్వాగతిస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నాయకత్వాన్ని నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఈ శాంతి ఒప్పందం శాశ్వత శాంతికి మార్గాన్ని సుగమం చేస్తుందని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**MANDAVIYA-ISKCON**

దేశవ్యాప్తంగా మాదకద్రవ్య రహిత కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు, ఇస్కాన్ సంస్థ చేస్తున్న కృషిని యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రశంసించారు. నిన్న న్యూఢిల్లీలో ఇస్కాన్ నిర్వహించిన ఉద్గార్ యువజనోత్సవానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మంత్రి... ఈ కార్యక్రమం కింద 15 వేల మందికి పైగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. దేశంలోని

లక్షలాది మందిని మాదకద్రవ్యాలకు దూరం చేయడం , వికసిత్ భారత్ ప్రచారంలో వారికి భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని మన్సుఖ్ మాండవీయ అన్నారు.

**బైట్ ... MANDAVIYA**

NSD

**BIHAR - NOTIFICATION**

బీహార్‌లో రెండవ దశ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేస్తుంది. రాష్ట్రంలోని 20 జిల్లాల్లోని 122 అసెంబ్లీ నియోజకవర్గాలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ ఈ నెల 20 కాగా , నామినేషన్ పత్రాల పరిశీలన ఈనెల 21న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ 23న ముగుస్తుంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. పోలింగ్ వచ్చే నెల 11న జరుగుతుంది. కాగా , 243 స్థానాలు ఉన్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో రెండు దశల ఓట్ల లెక్కింపు వచ్చేనెల 14న జరుగుతుంది.

NSD

**WOMEN'S CRICKET INDIA AUS**

ఐసిసి మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో , నిన్న రాత్రి విశాఖపట్నంలో జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియా, భారత జట్టుపై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 330 పరుగుల చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన 66 బంతుల్లో 80 పరుగులు చేసింది. 331 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆస్ట్రేలియా ఓపెనర్ అలిస్సా హీలీ 107 బంతుల్లోనే 142 పరుగులు చేసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది.

NSD

**TEST CRICKET - IND VS WI**

న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లో నిన్న ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ జట్టు 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది.

NSD

**SHUKLA MP-I 13.10.2025**

**VIKSIT BHARAT BUILDATHON**

India's largest school hackathon 'Viksit Bharat Buildathon 2025' will be held today between 10 AM to 11 PM. The Viksit Bharat Buildathon is a nationwide initiative inviting schools and teachers to empower students from classes 6 to 12 to showcase their creativity and problem-solving skills. The event is aimed at strengthening the culture of innovation at the school level by encouraging students to ideate or build prototypes on four themes - Atmanirbhar Bharat, Swadeshi, Vocal for Local, and Samriddh Bharat. The event is being organised by Ministry of Education, in collaboration with Atal Innovation Mission (AIM) and NITI Aayog. It will be live-streamed nationwide through the official portals - vbb.mic.gov.in or schoolinnovationmarathon.org/registration. The Buildathon features 1 crore rupees award pool, which will be distributed among 10 national-level winners, 100 state-level winners, and 1,000 district-level winners.

**PIB/AGENCIES/0550**

**SHUKLA MP-1 13.10.2025**

**AMIT SHAH - JAIPUR**

Union Home Minister Amit Shah will arrive in Jaipur today on a day-long visit to Rajasthan. During his visit, he will inaugurate the state-level exhibition being organized to mark the completion of one year of implementation of the new criminal laws - the Bharatiya Nyaya Sanhita, Bharatiya Nagarik Suraksha Sanhita, and Bharatiya Sakshya Adhiniyam. The six-day exhibition, being held from 13th to 18th October in Jaipur, will highlight the major provisions of the new laws and showcase the progress made in their implementation across Rajasthan.

After inaugurating the exhibition, Mr. Shah will address a public gathering. On this occasion, he will also participate in the ground-breaking ceremony of MoUs worth four lakh crore rupees received under the Rising Rajasthan Global Investment Summit 2024. In addition, he will inaugurate and lay foundation stones for various development projects worth over

9,300 crore rupees. The Home Minister will also initiate the transfer of 260 crore rupees for uniforms to students and 364 crore rupees as milk subsidy to dairy producers. The programme will also mark the launch of registrations under the 150 units free electricity scheme, along with the flagging off of FSL vehicles and scooters and motorcycles for women safety patrolling.

CB/**JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0450**

**SHUKLA::JAIRAJ MP-I 13.10.2025**

**BIHAR - NOTIFICATION**

The notification for second phase of Assembly elections in Bihar will be issued today. With this, the nomination process for 122 assembly constituencies across 20 districts will begin. The last date for filing nominations for the second phase is 20th October. Scrutiny of nomination papers will take place on 21st October, and the last date for withdrawal of nominations is 23rd October. Voting for this phase will be held on 11th November. Nominations can be filed between 11 AM and 3 PM. Election Commission has made strict security arrangements at the nomination centers. Counting of votes for both phases of the 243-member Bihar Assembly elections will take place on 14th November. A total of 7.42 crore voters will exercise their franchise in the assembly elections. In the second phase, polling will be held in West Champaran, East Champaran, Sitamarhi, Sheohar, Madhubani, Supaul, Araria, Kishanganj, Purnia, and Katihar districts. In addition, voting will also take place in Bhagalpur, Banka, Jamui, Nawada, Gaya, Aurangabad, Jehanabad, Arwal, Kaimur, and Rohtas districts.

**DHARMENDRA/PATNA/MAIL/0630**

**KGS EP-1 12.10.2025**

**IMD REVIEW-JITENDRA SINGH**

Science and Technology Minister, Dr. Jitendra Singh has hailed the Web-GIS based Multi-Hazard Early Warning Decision Support System (DSS) developed by the India Meteorological Department (IMD) for saving nearly 2 hundred and fifty crore rupees and ending dependence on foreign vendors. During his visit to IMD Headquarters in New Delhi today, the Minister reviewed the in-house technology-driven forecasting system and noted that it has also reduced an annual maintenance cost of about 5.5 crore rupees, reinforcing the vision of self-reliance.

The Minister also reviewed a citizen centric hyperlocal forecasting

platform Mausam Gram that provides weather updates in multiple Indian languages. He said that the initiative has enhanced forecast accuracy by 15 to 20 percent, reduced forecast preparation time by three hours, and extended forecast lead period from five to seven days. Dr. Singh urged officials to integrate more AI-driven solutions to make weather alerts even more precise and user-friendly.

**<><>ROHAN/1909**

**KGS EP-I 12-10-2025**

**MANDAVIYA-ISKCON**

Minister of Youth Affairs and Sports Mansukh Mandaviya lauded the efforts of ISKCON for starting a drug free initiative across the country. Speaking to the media after attending the Udgaar Youth Festival organised by ISKCON in New Delhi, he said that under this initative more than 15000 youths have pledged to be drug-free. The Minister said this program aims to make lakhs of people in the country drug-free and incorporate them into the 'Viksit Bharat' campaign.

**BYTE- MANSUKH MANDAVIYA**

**https://x.com/ANI/status/1977339477665161259**

ISKCON has launched a nationwide movement called UDGAAR "Nashamukt Yuva, Sanskaryukt Bharat." This campaign aims to protect 15 lakh youth from the grip of addiction by reconnecting them with India's spiritual heritage and cultural wisdom.

**AKSHIT/1800**

**KGS EP-I 12.10.2025**

**REV. ARMY-UNTCC CONCLAVE**

Indian Army will host the Conclave of Chiefs' of United Nations Troop Contributing Countries' (UNTCC) in New Delhi from 14th of this month. The three-day conclave will bring together a total of 32 UN Troop Contributing Countries with attendance by 15 Chiefs, 17 Vice Chiefs and other high-ranking military officials from seven nations. Delegations from countries that contribute troops to UN peacekeeping missions across the globe are expected to arrive in the national capital tomorrow. In a statement, the Defence Ministry said that as one of the largest contributors to UN missions, India is convening this high-level forum to deliberate on operational challenges, evolving threats, share best practices and build shared understanding on future peacekeeping. The Conclave reflects the

ethos of Vasudhaiva Kutumbakam. Defence Minister Rajnath Singh, External Affairs Minister Dr S Jaishankar and Under-Secretary-General for Peace Operations Jean Pierre Lacroix will address the programme. Plenary sessions will feature Chiefs and Heads of Delegations putting forth their viewpoints. Defence Exhibitions for shared capacity building, bilaterals and cultural exchanges will also feature during the conclave. The conclave will witness participation from countries represented at the level of Chiefs include Bhutan, Burundi, Ethiopia, Fiji, France, Ghana, Kazakhstan, Kyrgyzstan, Mongolia, Poland, Sri Lanka, Tanzania, Uganda, Uruguay and Vietnam. Senior military officials from Algeria, Armenia, Bangladesh, Brazil, Cambodia, Italy, Nepal, Kenya, Rwanda, Senegal, Australia, Egypt, Malaysia, Morocco, Nigeria, Thailand and Madagascar will represent their respective militaries at senior levels.

**<><> PALLAVI/AMAN/1920 HRS**

**SHUKLA MP-II 13.10.2025**

**GAZA PEACE SUMMIT**

An international summit aimed at finalizing a peace agreement to end the war in Gaza is set to take place in Egypt's Red Sea resort city of Sharm el-Sheikh today. Egyptian President Abdel Fattah al-Sisi and US President Donald Trump will co-chair the meeting, which is expected to draw leaders from more than 20 countries. UN Secretary-General Antonio Guterres is also scheduled to attend it. The summit will focus on ending hostilities in the Gaza Strip, advancing regional peace efforts, and ushering in a new phase of security and stability across West Asia. Union Minister of State for Environment, Forest and Climate Change Kirti Vardhan Singh will represent India at the Gaza Peace Summit. In a social media post, the Union Minister revealed his arrival in Cairo as special representative of Prime Minister Narendra Modi to attend the Gaza Peace Summit. Prime Minister Narendra Modi on Thursday welcomed the agreement on the first phase of peace plan by Israel and Hamas. More from our correspondent:

CB/VINOD KUMAR, DUBAI,MAIL/0400

**SKS NP-I 12.10.2025**

**INDIA GAZA PEACE SUMMIT**

Union Minister of State for Environment, Forest and Climate Change Kirti Vardhan Singh has reached in the Egyptian capital of Cairo to represent India at the Gaza Peace Summit at Sharm El-Sheikh. In a social media post, the Union Minister revealed his arrival in the historic city of Cairo as special representative of Prime Minister Narendra Modi to attend the Gaza Peace Summit. Prime Minister Narendra Modi on Thursday welcomed the agreement on the first phase of US President Donald Trump's peace plan by Israel and Hamas. In a social media post PM Modi stated that he welcomes the agreement on the first phase of President Trump's peace plan. He also praised the strong leadership of PM Netanyahu. PM Modi expressed hope for the release of hostages and enhanced humanitarian assistance to the people of Gaza which will bring respite to them and pave the way for lasting peace. The Egyptian Presidency has announced that the summit will be held in Egypt's Red Sea resort of Sharm el-Sheikh tomorrow to finalize an agreement aimed at ending the war in Gaza.

<>**IANS/0030 HRS**

**SHUKLA MP-II 13.10.2025**

**TEST CRICKET - IND VS WI**

In Test Cricket, West Indies will resume their 2nd innings at an overnight score of 173 for 2 at Arun Jaitley Stadium in Delhi this morning. The match will begin at 09:30 AM. The visitors are currently trailing by 97 runs. Earlier in 1st innings, West Indies got bundled out for just 248 runs in response to India's 518-run mark, that made hosts to enforce follow-on over visitors. With this, West Indies came to bat again and ended Day 3 on a decent note with half centuries by Shai Hope and John Campbell. The pair built a partnership of 138 runs. The pair will resume the innings on Day 4 with an intent to set a decnt target. while the Shubman Gill-led side will look to clean sweep the series without coming to bat again.

**CHIRAG/NET/0530 HRS**